మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 15.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 10+8+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 10 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## ఎస్బీఐ రుణాలు చౌక

హోం లోన్లపై అర శాతం తగ్గిన వడ్డీరేటు

8.65% నుంచి 8.15 శాతానికి ఈబీఎల్ఆర్

› 6

# కాంగ్రెస్-బీజేపీది చారిత్రక ద్రోహం

- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మౌనం.. ఆంధ్రప్రదేశ్‌కు వరం
- 200 టీఎంసీల మళ్లింపు పేరిట జలహక్కులకు చెర
- 400 టీఎంసీలు తరలించుకునేందుకు తెరచాటు కుట్ర
- బనకచర్లపై నెలాఖరున టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు
- ఇంత జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర
- బాబు డైరెక్షన్‌లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదా?
- గోదావరి జలాలను చెరబడుతున్నా అందుకే చోద్యం
- తెలంగాణకు క్రాప్‌హాలిడేలు.. ఆంధ్రాకు కృష్ణా నీళ్లు!
- నిధులు, నదులు ఏపీకే అన్నట్టు కేంద్రప్రభుత్వం తీరు
- మనకు మాట సాయం లేదు, మూట సాయం లేదు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాదు.. ఆయన ఉత్త మాటల రెడ్డి!
- ప్రతిపక్షంపై ఇరిటేషన్ తప్ప ఇరిగేషన్ పట్టదా?
- కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని, జీబీలింక్‌పై పోరాడాలి
- అఖిలపక్షం.. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టండి
- కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర జలహక్కులు కాపాడండి
- లేదంటే బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటిస్తం
- రైతులతో కలిసి ఉద్యమం.. అవసరమైతే సుప్రీంకు!
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరిక
- గోదావరి-బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్



తెలంగాణభవన్‌లో శనివారం పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో గోదావరి-బనకచర్ల లింక్‌పై వివరిస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

### గోదావరి-బనకచర్ల లింక్‌తో తెలంగాణ జలహక్కులకు గండి కొడ్తున్న ఏపీ

### ఇప్పుడు 200.. మున్ముందు 400 టీఎంసీలు తరలించుకుపోయే పన్నాగం

### మరో పోతిరెడ్డిపాడులా జీబీ లింక్.. నియంత్రించాల్సిన కేంద్రమే సాయం

### బాబు-బీజేపీతో లోపాయికారి ఒప్పందం.. గురుదక్షిణగానే రేవంత్ మౌనం

### ఇకనైనా జీబీ లింక్‌పై పోరాడాలి.. లేదంటే బీఆర్ఎస్ కార్యాచరణ: హరీశ్

#### అసెంబ్లీ సెషన్ పెట్టాలి

రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రధానితో మాట్లాడి ఏపీ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలి. ఏపీ జలదోపిడీపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. ఏపీ అక్రమ నీళ్ల తరలింపుపై సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేయాలి.

#### నీటి హక్కులు కాపాడాలి

రేవంత్‌రెడ్డీ.. కాళేశ్వరంపై బురద చల్లడం మానేసి ఏపీ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకో. తెలంగాణ నీటి హక్కులను ఏపీ కాలరాస్తుంటే మౌనంగా ఉంటూ చరిత్ర హీనుడిగా మిగిలి పోకు. కేంద్ర మంత్రులు, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలూ.. మొద్దునిద్ర వీడండి. ఏపీ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోండి. - హరీశ్

హైదరాబాద్, జూన్14 (నమస్తే తెలంగాణ): గోదావరి జలాలను చెరబట్టేందుకు ఏపీ ప్రభుత్వం గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు పనులను ముమ్మరంగా ముందుకు తీసుకుపోతున్నదని, నెలాఖరున టెండర్లను పిలిచేందుకు కూడా సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా, నిబంధనలన్నీ తుంగలో తొక్కి చేపడుతున్న ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వమే నిధుల సాయం చేసేందుకు సిద్ధమైందని ధ్వజమెత్తారు. రాష్ట్ర జలహక్కులను ఏపీ, కేంద్రం కాలరాస్తున్నా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు నోరు విప్పడం లేదని మండిపడ్డారు. బాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే రేవంత్‌రెడ్డి మౌనం వహిస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఇకనైనా కండ్లు తెరచి బనకచర్లను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ విషయమై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించాలని, లేదంటే రైతుల కోసం.. తెలంగాణ జలహక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. 'గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడీ- కాంగ్రెస్ మౌనం' అనే అంశంపై తెలంగాణ భవన్‌లో హరీశ్ శనివారం ప్రత్యేకంగా పవర్ పాయింట్ › 2వ పేజీలో

### ఏపీ డీపీఆర్‌ను అడ్డుకోండి

బనకచర్ల -గోదావరి పీఎఫ్ఆర్‌ను తిరస్కరించండి › 3

కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు మంత్రి ఉత్తమ్ లేఖ

హరీశ్‌రావు ప్రెస్‌మీట్ అనంతరం హడావుడిగా విడుదల

# భూదాన్ దందా నిజమే!

## అధికారుల అండతో భూముల స్వాహాకు కబ్జాదారుల కుట్ర: ఈడీ

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల స్వాహాకు కబ్జాదారులు కుట్ర పన్నినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తేల్చింది. పక్కా ప్రణాళికతో పన్నాగం పన్నారని ఇందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. తప్పుడు వారసత్వ, ఫోర్జరీ పత్రాలను ఆమోదించి రికార్డుల్లో నమోదు చేసి విక్రయించేందుకు కుట్ర చేసినట్టుగా బహిర్గతం చేసింది. తప్పుడు రికార్డుల్లో నమోదుకు అవకాశాలు కల్పించడం వెనుక ప్రైవేట్ వ్యక్తులతోపాటు రాష్ట్ర అధికారుల పాత్ర ఉన్నదని వెల్లడించింది. ప్రైవేట్ వ్యక్తులతోపాటు తహసీల్దార్, కలెక్టర్, సీసీఎల్‌ఏ కార్యాలయాల పాత్ర ఉన్నదని పేర్కొన్నది. తదుపరిదర్యాప్తులో మరికొందరు అధికారుల పాత్ర బట్టబయలు కావచ్చునని వెల్లడించింది.



- ప్రైవేట్ వ్యక్తులతో అధికారులు కుమ్మక్కు
- రికార్డుల తారుమారుతో భారీ పన్నాగం
- తహసీల్దార్ నుంచి సీసీఎల్‌ఏ దాకా పాత్ర
- త్వరలో మరిన్ని కీలక విషయాలు వెల్లడిస్తాం
- హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ఈడీ

హైదరాబాద్ జూన్ 14 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల స్వాహాకు కబ్జాదారులు కుట్ర పన్నినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తేల్చింది. అధికారుల అండతో సర్వే నం.181, 182కు సంబంధించి భూముల స్వాహాకు యత్నించినట్టు దర్యాప్తులో తేలిందని ఈడీ హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో పేర్కొంది. నాగారంలోని సర్వే నం.181, 182, 194, 195ల్లో భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉన్నతాధికారులకు ఫిబ్రవరి, మార్చిల్లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో ఈ వ్యవహారంపై సీబీఐ, ఈడీతో దర్యాప్తు జరిపించాలంటూ మహేశ్వరం మండలానికి చెందిన బీర్ల మల్లేశ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి, ఈడీతోపాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి బంధువులకు నోటీసులు జారీ చేశారు. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించడంతో ఈడీ తరఫున అసిస్టెంట్ డైరెక్టర్ గజరాజ్ సింగ్ ఠాకూర్ కౌంటర్ › 3వ పేజీలో

## ఊహించని మరణ శాసనం



### ఎయిరిండియా విమాన ప్రమాదంలో 270కి చేరిన మృతుల సంఖ్య › 6

మృతుల్లో మెడికోలు, వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక చిరు వ్యాపారులు, రోగులు, బంధువులు ఉండొచ్చని అంచనా

అనుకోని ఘటనతో అనంత వాయువుల్లోకి అమాయక ప్రాణాలు

దేశ ప్రజలను కంటతడి పెట్టిస్తున్న మృతుల విషాద గాథలు




### మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

నలుగురు మావోయిస్టుల మృతి

› 6






శనివారం హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఉత్తమ నటుడు పురస్కారాన్ని అల్లు అర్జున్‌కు అందజేస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు

## రైతుభరోసా ఏమైంది సారూ?

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను నిలదీసిన మహిళలు › 5

## నీట్ యూజీ స్టేట్ టాపర్ జీవన్



మహేశ్ కుమార్



జీవన్ సాయికుమార్

- వైద్య విద్య ప్రవేశ పరీక్ష(యూజీ) ఫలితాలు విడుదల
- రాజస్థాన్ కుర్రాడికి ఆలిండియా మొదటి ర్యాంక్
- రాష్ట్రం నుంచి అర్హత సాధించిన 41వేల మంది
- టాప్-100లో తెలంగాణ విద్యార్థులకు ర్యాంకులు
- పర్సంటైల్‌ను ప్రభావితం చేసిన ఫిజిక్స్ ప్రశ్నలు

› 5